క్లుప్తంగా

ఉపాధి పనుల తనిఖీ

హనుమంతునిపాడు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ఏపీఓ వెంకటేశ్వర్లు శుక్రవారం హాజీపురంలో పరిశీలించారు. ముందుగా కూలీల మస్టర్లు, హాజరు శాతం పరిశీలించారు. పనికి రాని వారికి మస్టలు వేసిన మేట్లపై, ఎఫ్‌ఏపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

అంగన్‌వాడీ కేంద్రాలు అమ్మఒడి లాంటివి

పామూరు: అంగన్‌వాడీ కేంద్రాలు అమ్మ ఒడి లాంటివని ఐసీడీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కిరణ్ కుమార్, సూపర్‌వైజర్ యం.వి.ఎస్.పార్వతి అన్నారు. రావిగుంటపల్లెలో శుక్రవారం జనభాగీ దారీ కార్యక్రమం నిర్వహించారు. 3 నుంచి 6 సంవత్సరాల వయస్సువారిని అంగన్‌వాడీ కేంద్రాలకు విధిగా పంపాలన్నారు. వైద్య సిబ్బంది నదియా, ఎ.మంజుల, వెంకట్రావు, నాగేంద్రమ్మ, సుహాసిని పాల్గొన్నారు.

98 మందికి వైద్య పరీక్షలు

హనుమంతునిపాడు: ఇంటింటికీ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మిట్టపాలెంలో డాక్టర్ ప్రతాప్ రెడ్డి 98 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంల, ప్రాథమిక పాఠశాలోపరీక్షలు నిర్వహించారు. షేక్ మస్తాన్, డేవిడ్, ఎన్ఎం, ఎంఎల్ హెచ్‌పీ పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా ఓ వరం

పీసీపల్లి: వైఎస్సార్ పశువుల బీమా పథకం పశుపోషకులకు వరంలాంటిదని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని మార్కాపురం పశుసంవర్థక శాఖ డీడీ డాక్టర్ పి.వెంకటసుబ్బయ్య అన్నారు. పెద ఇర్లపాడులో శుక్రవారం వైఎస్సార్ పశువుల బీమా పథకంపై పశుపోషకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పాడిపశువులు, ఆవులు, గొర్రెలు, మేకలు తదితర జీవాలు రోగాలవల్ల, రోడ్డుప్రమాదం, పాముకాటు, ప్రకృతి వైపరీత్యాల వల్ల మృతి చెందితే బీమా పొందవచ్చన్నారు.

వైఎస్సార్ బీమా నగదు అందజేత



నామినీకి నగదు అందజేస్తున్న సచివాలయ ఉద్యోగి

పీసీపల్లి: యువతి నామినీ అయిన తల్లికి వైఎస్సార్ బీమా నగదు అందజేశారు. మిట్టమీదపల్లికి చెందిన కోటపాటి ప్రమీల (34)కొన్ని రోజుల క్రితం జ్వరంతో మృతిచెందింది. కాగా నామినీ అయిన తల్లి నాగమ్మకు శుక్రవారం సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి మట్టి ఖర్చుల కింద మంజూరైన రూ.10000 అందజేశారు. తరువాత రూ.90వేలు వస్తాయన్నారు.

ఉపాధి పథకానికి 2 లక్షల కోట్లు కేటాయించాలి



మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి మాల్యాద్రి

పామూరు: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి గాను ఏడాదికి రూ .2 లక్షల కోట్లు కేటాయించాలని సీపీఎం మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి డిమాండ్ చేశారు. బొట్లగూడూరు, అయ్యవారిపల్లి, అయ్యన్నకోట గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి కూలీల కష్టాలు తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాలకు వరంలాంటి ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు. మెడికల్‌కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వై.మాలకొండయ్య, ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

మర్రిపూడి: మండలంలోని గార్లపేట గ్రామంలో ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 22 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పి.అంకమ్మరావు తెలిపారు. మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేశామని, పొదిలి జూనియర్ సివిల్ జడ్జి ముందు హాజరు పరచనున్నట్లు చెప్పారు.

దరఖాస్తుల ఆహ్వానం

కనిగిరి రూరల్: అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ అడ్మిషన్స్ ప్రారంభమైనట్లు సెంటర్ కోఆర్డినేటర్ నరేష్ రాజా శుక్రవారం తెలిపారు. ఆగస్టు 31 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు

చిన్నారులకు గణిత మెటీరియల్ పంపిణీ

మర్రిపూడి: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు, గణిత భాషాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఐటీసీ ప్రథమ్ కోఆర్డినేటర్ సోము వెంకట్రావు పేర్కొన్నారు. కూచిపూడి సెక్టార్ పరిధిలోని జువ్విగుంట అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం జనభాగీదారి కార్యక్రమం నిర్వహించారు. చిన్నారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గణిత మెటీరియల్ పంపిణీ చేసిందన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ మాధవీలత, సూపర్‌వైజర్ సుచరిత, జీఎంఎస్‌కే వాణిప్రసన్న, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నదాతకు కొండంత అండ

- రైతు నేస్తాలుగా ఆర్‌బీకేలు
- అన్ని రకాల సేవలు గ్రామాల్లోనే..
- కియోస్క్ ద్వారా డిజిటల్ ఆధారిత సేవలు



వెలిగండ్లలో ట్రాక్టర్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ (ఫైల్)

వెలిగండ్ల: రైతును రాజును చేయాలన్న లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అడుగులు వేసింది. రైతుకు అందాల్సిన సేవలన్నీ రైతుల ముంగిటకు తెచ్చింది. ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో ఆర్‌బీకేల ద్వారా రైతులు విస్తృత సేవలు అందుకుంటున్నారు. విత్తనాలు, పురుగు మందులు, ఎమ్మార్పీకే ఎరువులు లభ్యమవుతున్నాయి. డిజిటల్ ఆధారిత సేవల ద్వారా ఈ మల్టీ ఫక్షనల్ కియోస్కలు సాంకేతికంగా రైతుల అవసరాలకు అందుబాటులో ఉన్నాయి. ఈ క్రాప్ బుకింగ్‌పై అవగాహన కల్పిస్తున్నాయి. సబ్సిడీ వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తున్నారు. వైఎస్సార్ యంత్ర సేవ పథకం ద్వారా టాక్టర్లు, వ్యవసాయ పరికరాలను పంపిణీ చేస్తుండటం విశేషం. కౌలు రైతుల కార్డులు కూడా మంజూరు చేస్తున్నారు. బ్యాంక్ సహాయకులను ఆర్‌బీకేలకు అనుసంధానం చేయడంతో సున్నా వడ్డీకే రుణాలు అందుతున్నాయి. పొలంబడి ద్వారా రైతుల పొలాల్లోనే శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నారు. పంటకోత ప్రయోగాలు, పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్నారు. 40 శాతం రైతులు సేంద్రియ సాగు విధానాలను అవలంబిస్తూ ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తున్నారు.



హుస్సేన్‌పురంలో విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రామన మహాలక్ష్మి (ఫైల్)



గ్రామ విత్తన పథకంపై శిక్షణ ఇస్తున్న శాస్త్రవేత్తలు

మండలంలో మొత్తం ఆర్‌బీకే కేంద్రాలు	12
సేవలు పొందుతున్న రైతులు	6273
ఏడాదికి రైతు భరోసా పంపిణీ	4,70,47,500
వైఎస్సార్ యంత్రసేవలో పంపిణీ చేసిన ట్రాక్టర్లు	05
కౌలు రైతు కార్డులు	420
ఏడాదికి విత్తనాల పంపిణీ	1130 క్వింటాళ్లు
ఏడాదికి ఎరువుల పంపిణీ	170 మెట్రిక్ టన్నులు
మల్టీ ఫంక్షనల్ కియోస్కలు	12
మొత్తం కస్టం హైరింగ్ గ్రూపులు	12

చిన్న రైతులకు ట్రాక్టర్లు



గతంలో టాక్టర్ కావాలంటే పెద్ద రైతులకే ఉండేది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో చిన్న రైతులకు టాక్టర్లు ఇచ్చారు. కస్టం హైరింగ్ గ్రూపులు ఏర్పాటు చేసి చిన్న రైతులకు యంత్ర పరికరాలు, ట్రాక్టర్లు అందస్తున్నారు.

– గజ్జల వెంకటరెడ్డి, రామలింగాపురం

వ్యవసాయం పండగలా మారింది



ఆర్‌బీకేల ద్వారా విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందిస్తున్నారు. పంటల సాగుపై ఎప్పటికప్పుడు ఆర్‌బీకే సిబ్బంది సూచనలు అందిస్తున్నారు.

– మేదం ఆదిరెడ్డి, జిళ్లెళ్లపాడు

రైతు సంక్షేమ ప్రభుత్వం



ఎరువులు, నాణ్యమైన విత్తనాలు, పంట పెరిగాక క్రిమి సంహారకాలు, నష్టం జరిగితే ఉచితంగా బీమా అందిస్తున్నారు. ఇలాంటి ప్రభుత్వమే మళ్లీ మాకు కావాలని ఆశిస్తున్నా.

– బొబ్బా మహానంది, రామగోపాలపురం

అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు



కాలువ పనుల ప్రారంభంలో చైర్మన్ గఫార్, వైస్ చైర్మన్లు మాణిక్యరావు, పులి శాంతి

కనిగిరి రూరల్: మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు దశలవారీగా చేపడతామని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక 15వ వార్డులోని కోర్టు ఎదురుగా గల (ఏబీఎం కాంపొండ్) వీధిలో 15వ ఆర్థిక సంఘ నిధులు రూ. 7.10 లక్షలతో చేపడుతున్న డ్రైనేజీ కాలువ నిర్మాణానికి శుక్రవారం చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. గఫార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. 20 వార్డుల్లోని రోడ్లు, కాలువ నిర్మాణాల ఆవశ్యకతను గుర్తించామని, ప్రాధాన్యత క్రమంలో చేపడతామన్నారు. కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, వైస్ చైర్మన్లు ఆర్ మాణిక్యరావు, పులి శాంతి గోవర్ధన్, దేవకి రాజీవ్, శ్రీ రాం సతీష్, దేవరాజ్, తమ్మినేని సుజాత, కోఆప్షన్ సభ్యుడు గూడూరి అబ్రహం లింకన్, రామనబోయిన శ్రీను, దాసరి మురళీ, ఖాజా, చొప్పరపు తిరుతపయ్య, పులి శ్రీను, భారతి, మున్నా, మున్సిపల్, సచివాలయ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో నిర్మాణాలు వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ దంతులూరి ప్రకాశం

కనిగిరి రూరల్: ప్రభుత్వ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో వేగవంతం చేయాలని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం శుక్రవారం ఎంపీడీఓ జె. మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగింది. ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అనేక సంక్షేమ, అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు చెప్పారు. మండల స్థాయి అధికారులు వారిపరిధిలోని పథకాల అమలులో, అభివృద్ధి పనుల నిర్వాహణలో బాధ్యతా యుతంగా పనిచేయాలన్నారు. జగనన్న కాలనీల్లోని గృహ నిర్మాణల వేగవంతంకు లబ్ధిదారులకు సమాఖ్య సంఘాల ద్వారా రుణాలు అందచేసి ప్రోత్సహించాలని ఏపీఎం జీవరత్నంను ఆదేశించారు. కూలీలకు పనులు కల్పించాలని ఏపీఓ షారూన్‌కు తెలిపారు. పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూపర్ వైజర్ సుమతిని సూచించారు. ఈఓ పీఆర్‌డీఓ. అన్నమ్మ, ఏఓ ఫ్రాన్సిస్ బాబు, రహమత్ బాషా, ఈసీలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

రాధ కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం



రాధ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న చింతలచెరువు సత్యనారాయణరెడ్డి

వెలిగండ్ల: మండలంలోని జిళ్లెల్లపాడు గ్రామానికి చెందిన రాధ ఇటీవల దారుణహత్యకు గురైన విషయం తెలిసిందే. కుమార్తెను పోగొట్టుకున్న తల్లి దండ్రులను రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మెన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి శుక్రవారం పరామర్శించారు. కుటుంబానికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీటీసీ సభ్యులు చిలకల వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు మారం వెంకటేశ్వరరెడ్డి, గుడిపాటిపల్లి ఎంపీటీసీ సభ్యులు పాపాబత్తుని నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు మేడం ఆదిరెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

పలువురికి చింతలచెరువు పరామర్శ

పామూరు: వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్. సెంట్రింగ్ చాంద్‌బాషా ఇటీవల అనారోగ్యానికి గురయి చికిత్సపొందాడు. అదేవిధంగా మండలంలోని మోట్రావులపాడు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మెడబలిమి ముసలయ్య బైపాస్ సర్జరీ చేయించికున్నారు. శుక్రవారం రెడ్డి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ చింతలచెరువు సత్యనారాయరెడ్డి వారి నివాసాలకు వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై చర్చించి భరోసానిచ్చారు. షేక్ అబ్దుల్, అంబటి కొండారెడ్డి, ఇల్లూరి ప్రసాదరెడ్డి, కేతు రమేష్‌రెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, సత్యంరెడ్డి, ఉడుముల రమేష్‌రెడ్డి, ముడియాల అనంతరెడ్డి, ఎ.లక్ష్మీనారాయణరెడ్డి, అంచూరి సత్యంరెడ్డి, చింతలపాలెం సర్పంచ్ మెడబలిమి గురవయ్య, షేక్.కాలేషా, గవదగుంట్ల రమణయ్య, షేక్.హుసేన్‌బాషా, షేక్.కాలేషా, సచాబు చంద్ర పలువురు నాయకులున్నారు.

ఆర్‌యూబీ ఏర్పాటుకు పరిశీలన

సింగరాయకొండ: మండలంలోని పాతసింగరాయకొండ పంచాయతీ అయ్యప్పనగర్ వద్ద మూతపడిన పాత రైల్వేగేటును రైల్వే శాఖ ఇంజినీరింగ్ అధికారులు శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ప్రజల సౌకర్యార్థం రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి(ఆర్‌యూబీ) నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి సూచించడంతో అధికార బృందం వచ్చింది. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకుడు యన్నాబత్తిన చిన్నా ఆధ్వర్యంలో స్థానికులు తమ ఇబ్బందులను రైల్వే అధికారులకు వివరించారు. అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే ఇంజినీరింగ్ అధికారులు ఏడీఈ జగదీష్, ఈఈ ఎస్ఎస్ రాజు, పంచాయతీరాజ్ ఏఈ శ్రీహరి, స్థానిక నాయకులు షేక్ నాసిర్, గాలి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

లియాఖత్‌ను పరామర్శించిన డాక్టర్ బత్తుల, మాదాసి

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ మాదాసి వెంకయ్య ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ షేక్ లియాఖత్‌ను, ప్రమాదానికి గురైన కనుమళ్ల సొసైటీ అధ్యక్షుడు మలినేని వెంకటేశ్వర్లును శుక్రవారం వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. షేక్ ఇస్మాయిల్, ఏఎంసీ మాజీ చైర్మన్ రాపూరి ప్రభావతి, పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు శీలం రాము తదితరులు పాల్గొన్నారు.



లియాఖత్‌ను పరామర్శిస్తున్న డాక్టర్ బత్తుల

ఈద్గామిట్ట దర్గాలో వరికూటి ప్రత్యేక ప్రార్థనలు

సింగరాయకొండ: స్థానిక ఈద్గామిట్ట దర్గాలో నిర్వహిస్తున్న ప్రత్యేక వేడుకల్లో గురువారం రాత్రి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పాల్గొని ప్రార్థనలు చేశారు. వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, షేక్ సలీం, సయ్యద్ అబీద్‌ఆలీ, షేక్ సుల్తాన్, ఎస్సై మహమ్మద్ ఫిరోజ్‌ఫాతిమా పాల్గొన్నారు.

దేవస్థానం భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

సింగరాయకొండ: పురాణ ప్రసిద్ధి చెందిన పాత సింగరాయకొండలోని వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి చెందిన భూమిలో శుక్రవారం ఈఓ పి.కృష్ణవేణి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. మండలంలోని సోమరాజుపల్లి పంచాయతీ సర్వే నంబర్ 607లో 2.98 ఎకరాల భూమిని ఇటీవల కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈఓ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి, ఆక్రమణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

804 బేళ్ల కొనుగోలు



టంగుటూరులో వేలంలో పాల్గొన్న వ్యాపారులు

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రానికి శుక్రవారం ధర్మవరం, కోయవారిపాలెం, వెంకటకృష్ణాపురం, ముక్కోడిపాలెం, తాటాకులపాలెం గ్రామాల రైతులు శుక్రవారం 873 బేళ్లు తీసుకురాగా 804 కొనుగోలయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 44 బేళ్లను తిరస్కరించారు. పొగాకు అత్యధిక ధర కేజీ రూ.248, అత్యల్ప ధర రూ.150, సరాసరి ధర రూ.233.15 పలికిందని వేలం నిర్వహణాధికారి ఎస్.రామారావు తెలిపారు.

పొగాకు అత్యధిక ధర రూ.249

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం అత్యధిక ధర కేజీ రూ.249 పలికింది. ఎం.నిడమానూరు గ్రామానికి చెందిన రైతులు 1110 బేళ్లను వేలానికి ఉంచగా 1084 కొనుగోలయ్యాయి. 26 పొగాకు బేళ్లను వ్యాపారులు తిరస్కరించారు. కనిష్ఠ ధర రూ.160, సరాసరి ధర రూ.235.48 పలికింది. వేలంలో మొత్తం 29 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

విద్యార్థులకు క్రీడా పరికరాల బహూకరణ



క్రీడా పరికరాలు బహూకరిస్తున్న హెచ్ఎం వెంకటేశ్వరరెడ్డి

టంగుటూరు: మండలంలోని ఆలకూరపాడు జెడ్పీ హైస్కూల్‌కు ప్రధానోపాధ్యాయుడు వాకా వెంకటేశ్వరరెడ్డి రూ.15 వేల విలువైన క్రీడా పరికరాలను శుక్రవారం బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవలే బదిలీపై వచ్చానని, పాఠశాల అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పీడీ పి.వెంకట్రావు, ఉపాధ్యాయులు డి.శ్రీధర్‌బాబు, ఎం.సురేష్, పి.సుబ్బారావు, ఎం.చెన్నయ, పి.జ్యోతి, ఎ.విజయలక్ష్మి, పి.సుభాషిణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



కొబ్బరి కాయ కొడుతున్న ఎస్సై నాగేశ్వరరావు

పీసీపల్లి: మండల పరిధిలోని వెంగళాయపల్లిలో ఏర్పాటు చేయనున్న అంబేడ్కర్ విగ్రహానికి శుక్రవారం ఎస్సై నాగేశ్వరరావు చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి తన చేతులమీదుగా కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. యేరువ నరసింహం, శీలం సుదర్శనం, కరణం మహాలక్ష్మయ్య పాల్గొన్నారు.

నవరత్నాలతో పేదలకు లబ్ధి

– నియోజకవర్గ ఇన్‌చార్జి అశోక్‌బాబు



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న వరికూటి అశోక్‌బాబు

జరుగుమల్లి(సింగరాయకొండ): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలు పథకాలకు శ్రీకారం చుట్టారని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయో లేదో తెలుసుకుని అర్హులకు న్యాయం చేసేందుకే గడప గడపకు వస్తున్నామని చెప్పారు. శుక్రవారం జరుగుమల్లి మండలంలో ఉదయం కె.బిట్రగుంటలో, సాయంత్రం పాలేటిపాడు పంచాయతీ సాదువారిపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వరికూటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో సుమారు 1.02 లక్షల గడపలు ఉంటే తాను ఇప్పటి వరకు 90 వేల గడపలు పైగా తిరిగానని, ప్రజలు తెలియజేసిన సమస్యల్లో కొన్ని తక్షణమే, మరికొన్ని ప్రాధాన్య క్రమంలో పరిష్కరించానని పేర్కొన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో పెత్తనం చెలాయించిన జన్మభూమి కమిటీలు అర్హత లేని వారికి ప్రభుత్వ పథకాలు కట్టబెట్టాయని విమర్శించారు. టీడీపీ ఎమ్మెల్యే స్వామి మరుగుదొడ్లు నిర్మించినట్లు బిల్లులు చేసుకుని స్వాహా చేశాడని ఆరోపించారు. చంద్రబాబు ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పినా ప్రజలు విశ్వసించరన్నారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, కుండా చెంచురెడ్డి, నల్లపురెడ్డి భాస్కరరెడ్డి, కొత్తపల్లి వెంకారెడ్డి, నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, కుమ్మరిగుంట అనిల్, కాకి జయపాల్, పంచాయతీ కార్యదర్శి షేక్ షఫీ, నందనవనం సొసైటీ అధ్యక్షుడు కె.మధుసూదనరావు, పొన్నలూరు మండల పార్టీ అధ్యక్షుడు పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ రామచంద్రరావు, మనోహర్, మన్నం వెంకయ్య, ఏఎంసీ డైరెక్టర్ పల్లాల శివకోటిరెడ్డి, కనపర్తి శేషారెడ్డి, ఎంపీటీసీ కాకర్లమూడి సురేష్, కారుమంచి బ్రహ్మయ్య, గ్రామ సచివాలయ కన్వీనర్ గద్దల చైతన్య, సతీష్‌కుమార్, గ్రామ సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు
- చదువులో ప్రతిభ చాటిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు అవార్డుల ప్రదానం



విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు అవార్డులు అందజేస్తున్న వరికూటి

జరుగుమల్లి(సింగరాయకొండ): గ్రామీణ స్థాయిలో ఆణిముత్యాల్లాంటి విద్యార్థులను వెలికితీయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని ప్రకటించారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. జరుగుమల్లి మండలంలోని కె.బిట్రగుంట కేజీబీవీలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి జగనన్న ఆణిముత్యాల అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో వరికూటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగనన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చడంతో పాటు అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన, జగనన్న విద్యాకానుక, వసతి దేవెన లాంటి పథకాలను అమలు చేస్తూ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కూడా తమ వంతు సహాయసహకారాలు అందించి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. అనంతరం పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిన కామేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థినులు మల్లెల పరిమళ, దాచర్ల తేజస్వినికి ఒక్కొక్కరికి రూ.15 వేలు, రెండో స్థానంలో నిలిచిన పొన్నలూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని పాలడుగు వైజయంతికి రూ.10 వేల చొప్పున, మూడో స్థానంలో నిలిచిన పచ్చవ ఉన్నత పాఠశాల విద్యార్థులు కర్నాటి జ్యోతిశ్రీ దేవహర్షిణి, నేరెళ్ల శ్రీరాంకు రూ.5 వేల చొప్పున నగదు బహుమతి, మెడల్, షీల్డ్, సర్టిఫికెట్లు అందజేశారు. ఇంటర్మీడియెట్ విభాగంలో నియోజకవర్గ స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన సింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థినులు రామలింగం శివకుమారి(ఎంపీసీ), యరమాల ప్రవల్లిక(హెచ్‌ఈసీ), టంగుటూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థిని చంద్రపాటి స్పందన(బైపీసీ), సింగరాయకొండలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని ఏపూరి మీనాక్షి(సీఈసీ)కి రూ.15 వేల చొప్పున నగదు బహుమతి, మెడల్, షీల్డ్, సర్టిఫికెట్ అందజేశారు. కేజీబీవీ పాఠశాల విద్యార్థినులకు వెయిట్ లిఫ్టింగ్ కిట్ కోసం వరికూటి యూత్ టీం సభ్యులు రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఎంఈఓలు బి.నాగేంద్రవదన్, బి.శివన్నారాయణ, సురేఖ, రవిచంద్ర, చెంచు పున్నయ్య, కాలేజీ ప్రిన్సిపాళ్లు ఇనకొల్లు శ్రీనివాసులు, పద్మావతి, చక్రపాణి, కేజీబీవీ ఎస్ఓ స్రవంతి, పీఈటీ హెప్సిబా, సర్పంచ్ యాటగిరి నాగరాజ్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కలశపూజ, చండీహోమం



చండీ హోమంలో అర్చకులు

పామూరు: మండలంలోని కమ్మవారిపాలెం, రఘునాథపురం అచ్చమాంబ పేరంటాళ్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా 3వ రోజు శుక్రవారం కలశపూజ, చండీహోమం రుత్వికులు కొల్లూరి రవికిరణ్‌శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారి మూల విగ్రహమూర్తికి, ఉత్సవమూర్తికి పంచామృతాభిషేకం, కుంకుమపూజ నిర్వహించారు. అనంతరం కలశపూజ, చండీహోమం నిర్వహించి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. దేవస్థాన కమిటీ, భక్తులు హాజరయ్యారు.